# ఆరు నెలలుగా జీతాలకు ఎదురుచూపులు

### రెండు శాఖల మధ్య నలుగుతున్న ఉద్యోగులు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి, (ఆంజనేయులు)** :మెదక్ జిల్లా ప్రభుత్వ అసుపత్రిలోని ఐసీయూ, బ్లడ్ బ్యాంక్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్లు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి గత ఆర నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. దిగ్యులర్, గా విధులు నిర్వర్తిస్తున్నా నెల నెలా జీకాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటు తెలంగాణ వైద్య విధాన పరిషత్, అటు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పెండింగ్ జీతాల చెల్లింపు బాధ్యత మాది కాదంటే మాది కాదంటుండటంతో రెండు శాఖల మధ్య ఉద్యోగులు నలిగి పోతున్నారు. జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో ఉన్న ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ), బ్లడ్ బ్యాండ్లో డాక్టర్లు, సిబ్బంది 32 నుంది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వారిలో డాక్టర్లు బదుగురు కాంట్రాక్ట్ పద్ధతిలో, స్టాఫ్ సర్చ్ లు అరుగురు, ల్యాబ్ టెక్నిషియన్ ఒకరు, ఎక్స్ రే ఒకరు, వెంటిలేటర్ టెక్నిషియన్ ఒకరు, ఎంఎన్లు ఆరుగురు, బవి ఇద్దరు, సెక్యూరిటీ ముగ్గురు ఉన్నారు. అలాగే బ్లడ్ బ్యాంక్లో స్టాఫ్ సర్చ్ లు ఇద్దరు, ల్యాబ్ టెక్నిషియన్ లు ఇద్దరు, దీన ఒకరు, ల్యాబ్ అటెండర్ ఒకరు, డ్రైవర్ ఒకరు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వారిలో డాక్టర్లకు రూ.60 నేలకు పైగా జీతం ఉండగా, సిబ్బందిలో కొందరికి నెలకు రూ.15 వేలు,మరి కొందరికి రూ.20 వేలు వేతనం ఉంది. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ పరిధిలో ం శాఖ ద్వారానే రెండు నెలలకు ఒక సారి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలకు సంబంధించి బడ్జెట్ విడుదలయ్యేది. గత అక్టోబర్ నెలాఖడులో మెదక్ పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభం అయింది. అప్పటి నుంచి చిక్షా ప్రభుత్వ ఆసుపత్రి అటు వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ), ఇటు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలో పని చేస్తోంది. తాజాగా ఇప్పటి వరకు పరిధిలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని టీచింగ్ అసుపత్రిగా మారుస్తూ డీఏఐఈ పరిధిలోకి తీసుకు వచ్చింది. తాగా ఆసుపత్రిలో పని వేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ డాక్టర్, సిబ్బందికి మెడికల్ కాలేజ్ ప్రారంభం కాక ముందు రెండు వెలల వేతనాలు బకాయి ఉండగా, మెడికల్ కాలేజీ ప్రారంభం అయ్యాక నాలుగు నెలల వేతనాలు పెండింగ్ ఉన్నాయి. తమ వేతన బకాయిల విషయమై కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఆద్యోగులు టీవీవీపీ అధికారులను అడిగితే ఆసుపత్రి డీవెంఈ పరిధిలోకి మారినందున వేతనాలు ఆ శాఖనే చెల్లిస్తుండని. చెబుతున్నారని, డీఎంఈ అధికారులను అడిగితే ఆసుపత్రి తమ. శాఖ పరిధిలోకి మారినట్టు తనకు ఇంకా అధికారిక ఉత్తర్వులు అందలేదని అంటున్నారని సంబంధిత ఉద్యోగులు, సిబ్బంది. చెబుతున్నారు. కాగా రెండు శాఖల మధ్య సమన్వయం లేఖ తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాడు అవేదన వ్యక్తం. చేస్తున్నారు. ఆరు నెలలుగా జీతాలు రాక పోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీతాల సమస్యను వైద్య విధాన పరిషత్ కమిష నర్, కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేనా సమస్య పరిష్కారం కావడం లేదని అధికారులు, సిబ్బంది తెలిపారు.

# ఏడుపాయల్లో ముందస్తు మద్యం నిల్వలు?



**జాతర రోజే న్స్ దుకాణాలు బం రాత్రి వేళల్లో బెల్టు షాపులకు పంపిణీ ఎన్నికల కోడ్ ఉన్నా యవేచ్ఛగా రవాణా జావరలో చెల్ట్ తీస్తారా? విందులు చేస్తాడా? గతంలో అమాయకులపైనే దాడులు. 1. జిల్లా కలెక్టర్ దృష్టిసారించి పళ్లెం వేస్తావా?**

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (అంజనేయులు):** తెలంగాణ రాష్ట్రంలో అని పెద్ద తెలడవు జాతమైన పదుపాయల వద్ద మర్గభవాని మాల్ ఆలయం మహాశివరాత్రి జాతరలో మద్యం ఏరులై పారనుంది. దస్తుగానే మద్యం నిల్కలను -మూడు రోజులపాటు హించే ఆత్మనాలకు వివిల్ "ప్టాల నుంపి లక్షల మంది భక్తులు తరలివసారు. ఇదే అదునుగా భావించి నిర్వాహ కులు నీవ్వ విక్రయిస్తుంటారు. జాతర రోజు వైన్స్ దుకానాలు బంద్ ఉన్నా, బెల్ట్ షాపులకు మద్యం తరలించి యతేచ్ఛగా అమ్మకాలు సాగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది గతంలో అమాయేట్ లపైవేవాడులు నిర్వహించిన అబ్యార్ నాడులు వస్తాడి కొరగా ఝలిపిస్తారా లేదా వ్యాపారులకు అమ్ముడు పోతారో వేచి చూడాల్సిందే.

# మెదక్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు):**.శుక్రవారం జిల్లా కేంద్రంలోని డ్రగ్ స్టోర్, మెదక్ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డ్రగ్ స్టోర్ ను పరిశీలించి , స్టోర్ ద్వారా ఏ ఏ మందులు సరఫరా అవుతున్నాయి , మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.. మెదక్ ఏరియా ఆసుపత్రిలో వ్యాధి నిరోధక టీకాల నిలువ చేయు గదిని ప పరిశీలించారు, 18 సంవత్సరాల నిండిన వారికి కంటి పరీక్ష చేయు విధానాన్ని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు, కలెక్టర్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకున్నారు. అనంతరం ఫిజియోథెరపీ సెంటర్ సేవలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు , డిప్యూటీ కార్యాలయాన్ని పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు,డెంటల్ విభాగాన్ని పరిశీలించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలు ప్రణాళిక బద్దంగా విస్తృత పరచాలని, అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు నిల్వ ఉంచుకోవాలని, జిల్లా డ్రగ్ స్టోర్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందులు సరఫరా జరుగుతుందని తెలిపారు,జిల్లాలోని అన్ని100% ఇమ్యునైజేషన్ సేవాలందించాలన్నారు.. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. డెలివరీలను మెరుగుపరచాలని, ప్రభుత్వ డెలివరీలను పెంచడం ద్వారా సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో డిసిహెచ్ఓ శివదయాల్, డాక్టర్ శివరాం, యునైజేషన్ అధికారిని మాధురి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు


# బ్రహ్మకుమారిస్ రాజయోగ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జ్యోతిర్లింగ చిత్ర ప్రదర్శన



**వాస్తవ,తెలంగాణ న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారిస్ రాజయోగ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం 89వ త్రిమూర్తి శివజయంతి శ్రీ సోమనాథ్ జ్యోతిర్లింగ చిత్ర ప్రదర్శన కార్యక్రమం బోయినపల్లి లోని మల్లికార్జున కాలనిలోని రామ్ చరణ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బ్రహ్మకుమారిస్ రాజయోగిని సరోజా బిహేంజి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంబారిపేట భార్గవి, బిజెపి జిల్లా సెక్రటరీ పప్పు పటేల్, బేగంపేట ఏసీబీ జైపాల్ రెడ్డిమరియు సభ్యులు పాల్గొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ రాజు యోగ సెంటర్ ప్రతినిధి బ్రహ్మకుమారి ఉమ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం 21 నుండి 26వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు జరగనుందని. మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా జ్యోతిర్లింగ ప్రతిష్టాపన మరియు పూజా కార్యక్రమం శ్రీ బ్రహ్మణశ్రీ రామేశ్వరం దుర్గా ఫణి శర్మ మంత్రోత్సనల మధ్య జరగనుందని తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంబారిపేట భార్గవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కావలసింది మానసిక ప్రశాంతత అని మెడిటేషన్ తోనే మనలో ఉన్న మనలో ఉన్న నిజ శక్తులను జాగృతి చేయగలుగుతామని, మానసిక ఒత్తిడి నుంచి బయటికి వచ్చే అవకాశం మెడిటేషన్ తోనే సాధ్యం, మనలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో వివిధ స్థాయి అధికారులు, వివిధ పార్టీల నాయకులు మరియు సంఘన సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించ బడింది. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ హాజరై అమ్మ వారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ఆలయాలు కీలక పాత్ర పోషిస్తాయని, పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పృథ్వీరాజ్ గారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు పటాన్చెరు మండలం ముత్తంగిలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్ శుక్రవారం తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలోని వంటగది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అనంతరం బాలికలకు ఉన్న చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ నెలకొంటుందని రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు.పటాన్చెరు మండలం ఇస్నాపూర్ లో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాధవానంద సరస్వతి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గం వైపు నడవాలని చెప్పారు.

# మేడ్చల్లో తారో పంప్స్ వారి అవగాహన సదస్సు





**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** తారో పంప్స్ వారు నిర్వహించిన అవగాహన సదస్సు మేడ్చల్ లోని యాదాద్రి పంప్స్ అండ్ బోర్స్ వారి ఆధ్వర్యంలో ఓ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశము రైతులకు మరియు మోటార్ మెకానిక్స్ అండ్ డీలర్స్ కి ఎంతగానో ఉపయోగపడుతుందని తారో పంప్స్ యాజమాన్యం ఈ సదస్సును ఏర్పాటు చేశామని చెప్పారు ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యము తారో పంప్స్ చాలా కొత్త మోటార్స్ ని లాంచ్ చేయడం జరిగింది అలాగే ఆ మోటార్స్ కి సంబంధించిన విడిభాగాలను కూడా అందుబాటులోకి తెచ్చామని మెకానిక్స్ కి వివరించడం జరిగింది. తారో పంప్స్ అడ్వాన్సుడ్ టెక్నాలజీతో కూడిన బోర్స్ ని పంప్స్ ని అందిస్తున్నామని హైదరాబాదులో 100 కి పైగా సర్వీస్ సెంటర్లు ఉన్నాయని తారోఫామ్స్ వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో 150 మంది మెకానిక్స్ లకి శిరస్రానం అందించడం జరిగింది. దీనివల్ల మెకానిక్కు హెల్మెట్స్ ధరించి మీ గమ్యాలకి సురక్షితంగా చేరుకోవాలని ఎలాంటి ఆక్సిడెంట్ బరిన పడకుండా ఉండాలని ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో తారోపంప్ వారు మరియు యాదాద్రి పంప్స్ అండ్ బోర్స్ వారు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కులగనలకు 28వరకు పొడిగింపు

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం కుల గణన సర్వేలో పాల్గొనని వారి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని కుల గణన సర్వేలో పాల్గొనని వారిని సర్వేలో పాల్గొనే సమాచారం ఇచ్చేలా బీసీ సంఘాల నేతలు కృషి చేయాలని కులాల వారిగా ఎక్కడ లెక్కలు బయటకి ఇవ్వలేదు..బయట వస్తున్న కులాల వారి లెక్కలు పూర్తిగా తప్పు కావాలని ప్రతిపక్షాలు కులాల లెక్కలు ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ప్రజా ప్రభుత్వం కుల సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం ఇస్తూ ఈనెల 19 నుండి 28 వరకు అవకాశం ఇవ్వడం పట్ల బీసీ సంఘాల నేతలు,మేధావులు ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేశారని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడంలో భాగంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా ఉపాధి అవకాశాల్లో చట్టబద్దత కల్పిస్తామని నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ సంఘాలు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపామని కుల గణన సర్వేలో పాల్గొనని వారు ఈ నెల 28వ తేది లోపు ఈ యొక్క సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలియజేసారు.

